# నవ్య

స్కూటర్ వప్పుడు వింటూనే పరు
గున గుమ్మంలో కి వచ్చింది నవ్య.
గేట్ తీసుకుని స్తున్న ప్రియతమ్‌ని
చూస్తూనే ఆమె ళ్ళు ఆనందాన్ని నింపుకు
న్నాయి. చిర్నవ్వు తో ఎదురొచ్చిన ఆమెని దగ్గ
రగా హత్తుకుని ఎ మెతోపాటు లోపలికి అడుగు
పెట్టాడు ప్రియత మ్.

''ఏంటీ మంచి వా సనలతో ఇల్లు ఘుమఘుమలాడు
తోంది? ఏం చేశారేం కి దేవి గారూ'' అన్నాడు ప్రియ
తమ్.

''మీకోసం ఓ కొత్తరకం స్వీట్ చేశాను. తర్వాత మా ఫ్రెండ్ దగ్గ
రకు వెళ్లాను. ఇద్దరం కలిసి టీవీలో మిస్సమ్మ చూశాం. నాల్గవతుండగా
ఇంటికొచ్చి మీకోసం కాఫీ క సి ఫ్లాస్క్‌లో పోశాను. కొన్ని పకోడీలు
చేశాను. ఇంకా ఆ.... ఇంకేం లేదు'' అంది చిన్నపిల్లలా చేతులు కట్టు
కుని.

''నేనేమో... ఇంటికి తొ దరగా వద్దామని బయల్దేరుతుంటే
బాస్ పిలిచి అర్జంట్ ఫైల్ ఒ టి చేతిలో పెట్టాడు. ఇక దాంతో
లేటైంది.'' అన్నాడు ప్రియ మ్ బెడ్‌రూం వైపుకదలబోతూ.

## వాలి హిరణ్మయీ దేవి

అతడ్ని మధ్యలోనే అడ్డ కుని ''అలసిపోయారుగా. నీళ్ళు
రెడీగా ఉన్నాయ్. కాస్త ఫ్రెష అయి రండి'' అంటూ బాత్‌రూం
లోకి తోచింది. అతడు బైట కొచ్చేలోగా పైజామా లాల్చీ
తీసి అందించింది. అవి వేస కుంటూ ఎప్పట్లా
బెడ్‌రూంలోకి వెళ్ళబోయ ప ప్రియతమ్.

''అబ్బ అటు కాదు. అ ా బాల్క
నీలో కూర్చోండి. కాఫీ-టి న్‌ల
క్కడే ఉన్నాయ్'' అంటూ భుజాల
మీద చేతులు వేసి అతన్నట ా
లాక్కెళ్లింది.

ఇద్దరూ కూర్చొని కబు ్లు చెప్పు
కుంటూ టిఫిన్ తిని, కాఫీ ాగారు.
ఎదురింటి ఫ్లాటావిడ తమ బాల్కనీ
లోకి వచ్చి, వీళ్లని చూస్తూ మొహం
చిటపటలాడించుకుంటూ ధడాల్న
తలుపులు వేసుకుని తమ గ )లోకి
వెళ్లిపోయింది.

చూశావా. ఇదీ వరుస న్నట్లు
చూశాడు ప్రియతమ్. అత )
మొహంలో కదలాడే భావా )
చూస్తూ అతని మూడ్ మ ర్చడా
నికి 'చెస్‌బోర్డ్' తీసుకుని ః ్చింది.
పదయ్యేవరకూ చెస్ ఆట ే ముని
గారు.

''ప్రియా! ఇక భోంచేద్దాం. చేశాక అలా పార్క్ వరకూ నడిచొద్దాం. తిన
గానే పడుకొంటే ఈ మధ్య వాంతొచ్చినట్లు అవుతోంది అందుకు. అయినా
తినగానే పడుకోకూడదు కదా'' అంది నవ్య.


''తినగానే ఎక్కడ పడుకుంటున్నాం? కాస్త ఎక్సర్‌సైజ్ అయ్యాకేగా పడు
కుంటున్నాం'' అన్నాడు ప్రియతమ్.

''ఏం ఎక్సర్‌సైజ్?'' అడిగింది నవ్య.

''నీకలా చెబితే ఏం అర్థమవుతుంది. సెక్సర్‌సైజ్ అంటే అర్థమవు
తుంది'' అన్నాడు కొంటెగా.

''అబ్బో అబ్బాయి గారికన్నీ కొత్త
కొత్త మాటలొ
స్తున్నాయే''

''ఆరునెలల
సావాసం చేస్తే వార
వీరవుతారట.
మరి నాలుగేళ్ల
సావాసం ఆ
మాత్రం
రాకుంటే
ఎలా?''



అంటూ కిచెన్‌లోకి దారితీశాడు.

భోజనాలయ్యాక నవ్య కిచెన్ సర్దుకుని వచ్చే
సరికి బెడ్‌రూంలో బొమ్మలా నిలబడిపోయిన
ప్రియతమ్ కన్పించాడు.

''ఓహ్ సింప్లీ సూపర్బ్. మార్వలేస..''
అంటూ ఆమె వైపు తిరిగి ''దొంగా! ఇంత
సేపూ ఇందుకా నన్ను బెడ్‌రూంలోకి రానీయంది''
అన్నాడు మంచానికి చేసిన పూలడెకరేషన్
వంక చూస్తూ. టేబుల్‌మీద పెట్టిన
ఫ్లవర్‌వేజ్‌లోని తాజాపూలు విరజి
మ్ముతున్న సౌరభాలు, మంచి సెంటెడ్
అగరబత్తీల నుంచి వచ్చే పరిమళంతో జతకట్టి

A అడల్ట్స్ ఓన్లీ కథ!

ఆ గదిని సువాసన భరిం చేసి మనసుకి రిలాక్స్‌ని కలుగజేస్తున్నాయి.

''ఎలా ఉంది?'' అ గింది నవ్య అతని వంకే చి పిగా చూస్తూ.

''నవ్యతకు మారు రు నువ్వు. అందుకే ఏరికో ఆ పేరు పెట్టారేమో మీ పేరెంట్స్.'' అన్నాడ ఆమెని తన రెండు చేతుల్తో చుట్టేస్తూ.

''ఊఁ... ఇదేంటి ఆ బైటకెళ్ళొద్దామన్నాగా'' ంది నవ్య విడిపించు కుంటూ.

''అబ్బా... ఇప్పుడు ళ్ళడం కంపల్సరీనా?'' అ డామె వంక కాంక్షగా చూస్తూ.

ఆ చూపులోని ఆప సం, తనువులో చెలరేగే కో కలనిట్టే పసిగట్టేసింది నవ్య.

''పోనీలెండి మరో వెడదాం'' అంది చీరలో నైటీలోకి మారుతూ.

''ఇంకా ఆ నైటీ కూ ా ఎందుకో'' ఆమెని అమాంతం ఎత్తేసి మంచం మీదకు చేరుస్తూ అన్నా ప్రియతమ్.

ఎగిసిపడే ప్రేమకు ప కాష్ట సెక్స్. ఎగిసిన కెరటం కిందపడకపోతే ఉప్పె నగా మారినట్లే, ఎగిసిప ప్రేమను సెక్స్ ద్వారా తెల్ల కపోతే అశాంతి చుట్టు ముట్టే ప్రమాదం ఉంది అందుకే ఆమె సెక్స్ విషయంలో అతనికి అనుకూ లంగా స్పందిస్తుంది.

మల్లెపూల చెండులా టి ఆమె శరీరం. ఆ శరీరం నుండి వచ్చే వింత సువాసన అతన్ని రెచ్చగొ తాయ్. తనివితీరా ఆమెను తనలోకి పొదువుకుం టాడు. ఆమెలో సంపూ గా లీనమైపోతాడు. తమ కలయిక పూర్తయ్యాక చిరు చెమటలు అలుము న్న ఆమె మొహాన్నీ, తృప్తితో వెలిగే ఆమె కళ్లను చూడడం అతనికి తో ఇష్టం. అలసటలోని సార వశ్యం జీవితం మీది మ కారాన్ని పెంపుచేస్తూం టుందని అతని నమ్మకం ఆవేశం కన్నా, ఆర్తిగా పెనవేసుకున్న ఆ ణాల కోసమే తన జీవితం అని నవ్య న మ్మకం. అలాంటి ఆ మధురక్షణ ం నుంచి తేరుకున్నాక అతని గుండె మీద తలవాల్చి, ''ప్రియా! ఒ సారి భయం వేస్తూ ఉంటుంది. ఈ ఆనంద తాత్కాలికమేమోనని- మనం విడిపోతామేమో నని'' అంది నవ్య.

''పిచ్చీ! నిన్ను నాను ి ఎవరూ వేరు చేయలేరు. మా అమ్మానాన్నలు పెళ్లంటూ వెంటబడు తూన్నా ఖచ్చితంగా చెప్పే శాను. నవ్యని తప్ప నా జీ తంలో మరెవరికీ చోటు ని. నిన్నొదిలి నేనెలా ఉండగ ను కుంటావ్? నువ్వెప్పుడైనా క్యాంప్‌కె ళితే ఇల్లు బావురుమంటూ ఉంటుంది. నా మనసం న్నా ఆవురు మంటుంది తెలుసా? అం దుకేగా నిన్ను జాబ్ మానెయ్యమన్నది' సీనియర్‌గా చెబు తోన్న అతడ్ని మరింతగా హత్తుకుపోయింది నవ్య.



ప్రియతమ్, అలసటతో మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.

ఆమెకి ఒక్కసారిగా తమ పరిచయం, మొదటిరాత్రి గుర్తొచ్చా యి.

★ ★ ★

నవ్య ఎం. బి. ఏ పూర్తిచేయగానే ఓ మంచి లిమిటెడ్ కంపెనీలో సేల్స్ ఆఫీసర్‌గా చేరింది. అక్కడే ఏరియా సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తు ప్రియతమ్ అజమాయిషీలో మంచి హార్డ్‌వర్కర్ అన్న పేరు సంపాదిం కుంది. ఆమె భావాలకు, అందానికి ఆకర్షితుడైన ప్రియతమ్, ఓ సా ''మీతో పర్సనల్‌గా మాట్లాడాలి. అలా ఏ గార్డెన్‌కైనా, గుడికైనా రాగ లరా'' అన్నాడు.

''ఏం మీ ఇంటికి రాకూడదా?'' అంది నవ్వుతూ.

ఆశ్చర్యపోయాడు ప్రియతమ్ ఆమె ధైర్యానికి.

''మా వాళ్లంతా ఊళ్ళో ఉంటారు. నేనిక్కడ రూం తీసుకుని ఉం న్నాను'' అన్నాడు.

''అయితే మీరూంకే వెడదాం పదండి'' అంది నవ్య.

ఆశ్చర్యాన్ని లోలోపలే దాచు కుంటూ ''ఓ మోస్ట్ వెల్‌కం'' అన్నాడు ప్రియతమ్.

అతని స్కూటర్ మీద కూర్చుని ఇద్దరూ గదికి వెళ్ళు న్నారు.

కుర్చీలో కూర్చుంటూ పరీక్షగా చూసింది నవ్య.

బ్రహ్మచారి గదిలా లేదు. సామానంతా నీట్‌గా, పొందిగ్గా ఉండి అతని మనస్తత్వాన్ని తెలి యజేశాయామెకి.

''ఇంట్లో ఇవి తప్ప ఇంకేం లేవు. తీసుకోండి'' అంటూ బిస్కెట్ల ప్లేట్‌తో వచ్చాడు ప్రియ తమ్.

మొహమాటం లేకుండా అందు కుంది నవ్య. తినడం పూర్తికాగానే ''కాఫీటీ లాంటివేవీ లేవా'' అంది ఎంతో మామూలుగా.

''పనికుర్రాడు లేడు. పాలు తెప్పిద్దామంటే ...

## తెలుగంటే ఇష్టం

**గ్లామరస్ స్టార్ అంకిత స్వతహాగా తెలుగు అమ్మాయి కాకపో యినా తెలుగు సినీ ఫీల్డులో అమాంతం క్రేజ్‌ని సంపాదించుకుంది. 'నాకు తెలుగులో నటించడం ఎంతో ఆనందాన్నిస్తుంది. హిందీలో అవ కాశాలు వచ్చినప్పుడు అక్కడ నటిస్తూనే ఇక్కడ కూడా నా టాలెంట్‌ని నిరూపించుకుంటాను' అని తెలుగు ఇండస్ట్రీపై తన అభిమానాన్ని చెప్పుకుంటోంది. అంకిత నటిస్తున్న 'ప్రేమలో పావనీ, కల్యాణ్' ఆమెకి స్టార్‌గా మరింత గుర్తింపు తెచ్చిపెడుతుందనే ఆశతో వుందామె.**

నొచ్చుకుంటూ అన్నాడ ప్రియతమ్.

''ఫర్వాలేదు నిమ్మ యలున్నాయా?'' అంది లేచి నిల్చుంటూ.

''ఆఁ ఉన్నాయ్'' ంటూ నిమ్మకాయల్ని అందించాడు.

''ఐతే షర్బత్ కలు తాను'' అంటూ చొరవగా తనే చకచకా షర్బత్ కల్పి రెండు గ్లాసుల్లో పోసి ఒ టి అతనికందించి మరోటి తను అందుకుంది నవ్య.

ఆమె అలా స్వంత నిషిలా తన గదిలో తిరుగుతూ పనులు చక్కబెడు తూంటే 'తనింటి ఇల్లా ''లానే అన్పించిందతనికి.

తాగడం కాగానే ''ఇ చెప్పండి ఏంటి విషయం'' అంది తాపీగా.

''మనం ఇద్దరం క పనిచేస్తున్నాం. ఒకరిగురించి ఒకరికి తెలుసు. మనం పెళ్లి చేసుకుని ఒ ట్టైతే బావుంటుందని నా అభిప్రాయం. మీకిష్టమైతే చెప్పండి. మా పెద్దవాళ్ల ఒప్పించి మీ పేరెంట్స్ దగ్గరకు పంపు తాను''అన్నాడు ప్రియ మ్.

''నాకెవరూ లేరు'' ఆమె గొంతు వణికింది.

తమాయించుకుని 'నాగతం విన్నాక కూడా మీరు నన్ను పెళ్ళాడాలన్పిస్తే చెప్పండి'' అంది నవ్య.

''నాకు మీ గతంతో పనిలేదు. రెండేళ్ళుగా మీతో పరిచయం ఉంది. ఆ పరిచయంతో మీరేంట నాకర్థమయ్యారు''అన్నాడు ప్రియతమ్.

''కానీ నా గతం తెలి యాల్సిన అవసరం ఉంది. నేనింతవరకూ ఎవరినీ ఇష్టపడలేదు. ఎవరైనా ప్రపోజ్ చేసినా ''నాకిష్టంలేదు'' అని సున్నితంగా కొంద రికి కటువుగా చెప్పాను. కానీ మీకే ఎందుకు చెప్పాలనుకుంటున్నానూ అంటే... మీరంటే నాకు అభిమానం కల్గింది. అందుకు''అంది నవ్య.

ఆమె బుగ్గల్లోకి చేరి ఎరుపు ఆమె మనసేంటో తెలియజేస్తూంటే ప్రియ తమ్‌కి ఆనందం, ఉద్వే ం సమపాళ్లలో కలిగాయ్.

''మాదో మిడిల్‌క్లా ఫ్యామిలీ. అమ్మానాన్నలకు నేనొక్కదాన్నే. నేను డబ్బున్న వారింట్లో పడి తనలా ఎలాంటి కష్టమూ పడక్కరలేదన్న భావంతో అమ్మ, తన గౌరవు బంధువైన మా మావయ్యతో నా పెళ్లి నిశ్చ యించింది. ''పదిహేన్నే కే పెళ్లేంటి'' అని మా నాన్న వారించినా విన్లేదు.

''ఒక ట్రెండ్ కాన్పు య్యేసరికి ఆ తేడానే కన్పించదు''అంటూ మా చిన్నమ్మమ్మ కొడుకుతో నా పెళ్లి జరిపించింది. అతనికప్పటికే ఓ 'కీప్' ఉన్న దన్న విషయం తెలిసినా, అతడు ఏనాడూ నన్ను కన్నెత్తి చూడలేదు. రోజూ రాత్రిళ్ళు ఆమె దగ్గరికి వెళ్ళేవాడు.

మూడునెలలు గడి నా ఏ మార్పు లేదు. నాన్నకా విషయం తెలిసి బాధ పడ్డాడు.

''పెళ్ళయ్యాక దార్లో పడతాడనుకున్నాను. దీనికి ఏ చొరవాలేదు'' అంటూ అమ్మ నన్నే త ప్పుపట్టింది. తను ఏరికోరి చేసిన పిల్లనే పెళ్లాడాడన్న తృప్తితో మా అమ్మమ్మ తన ఆస్తంతా మావయ్యకు రాసేసింది. ఆ తర్వాత రెండు నెలలకే చనిపోయిం ది. ఇక ఆవిడ పోగానే మావయ్య మా అమ్మానాన్నలని పిలిచి మీకెంత డబ్బు కావాలో చెప్పండి అంత ఇస్తాను. నవ్యకి ఇంకో పెళ్లి చేయండి. ఆ పిల్లను చూస్తూంటే నాకు 'కూతుర్ని' చూసినట్టు ంది తప్ప మరో భావం కలగడం లేదు'' అంటూ తేల్చి చెప్పేశాడు. అతడిచ్చిన రెండు లక్షలతో పాటూ ఇంటికొచ్చే శాను. ఆ తర్వాత అమ్మానాన్నలు మళ్లీ నాకోసం సంబంధ లు చూశారు. పెళ్లికాని పిల్ల పెళ్లవడం కష్టమైన ఈ రోజుల్లో ఒకసారి పెళ్ళై కొన్నాళ్ళు మొగుడి దగ్గర ఉన్న పిల్లకు పెళ్లి కావడం చాలా కష్టం కదా. నాన్న పాపం చెప్పులరిగేలా తిరి గారు''అంటూ ఆగింది నవ్య.

''ఊఁ.. ఆ తర్వాత...''చప్పున అడిగాడు ప్రియతమ్.

ఓసారి అతని వంక చూసి మళ్లీ చెప్పడం మొదలెట్టింది నవ్య.

''పిల్లవాడు బుద్ధిమంతుడు మంచి ఉద్యోగస్తుడు అంటూ రామానికి కట్టబెట్టారు నన్ను. మా మొదటిరోజు అతడు నన్ను దగ్గరకి తీసుకోలేదు. వణికిపోతూ కూర్చున్నాడు. నేను చొరవచేసి మాట్లాడినా ఫలితం లేదు. ఆ తర్వాత రెండురోజులూ అంతే.

'శృంగారం అంటేనే బూతు' అన్నట్లుగా చూసే ఇంట్లో పెరిగిన రామా నికి స్నేహితులు లేరు. నలుగురిలో తిరిగితే పాడవుతాడన్నట్లు కట్టడి చేసి పెంచిన ఫలితం అది. సెక్స్ గురించి మాట్లాడితేనే పాపం అన్నట్లు పెరిగాడు. అందుకే అతనికి సెక్స్ గురించిన అవగాహన లేకుండా పోయింది.

మొత్తం మీద అమ్మానాన్నలకి అర్థమైంది. నా రెండో పెళ్లి కూడా ఫెయి ల్యూరేనని.

నా బతుకిలా అవడానికి కారణం నువ్వంటే నువ్వంటూ దెబ్బలాడుకునే వాళ్ళు.

ఇరుగు పొరుగుల చీదరింపులు, కొందరి జాలిచూపులు, మరికొందరి వెకిలిచూపులు వీటిని భరించలేక ఎం.బి.ఏ చేస్తానంటూ హాస్టల్లో చేరాను. అది కంప్లీట్ చేసి ఇక్కడే జాబ్ సంపాదించాను.

రూం తీసుకుని ఒంటరిగా ఉండసాగాను. తోడుగా ఉందామని వస్తున్న అమ్మానాన్నలిద్దరూ ఏక్సిడెంట్‌లో పోవడంతో, తోడుగా నాకు ఒంటరితనం మిగిలింది. ఇప్పుడు చెప్పండి ఇప్పటికీ నన్ను ఇష్టపడుతున్నారా?'' సూటిగా అడిగింది నవ్య.

ఐదు నిముషాలపాటు కళ్ళు మూసుకుని ఆలోచిస్తూ ఉండిపోయాడు ప్రియతమ్.

''నేను మిమ్మల్ని చూడగానే ఆకర్షితుడినయ్యాను. ఆ తర్వాత రెండేళ్ల పరిచయంలో మీరంటే ఏంటో తెల్సింది. మనసా వాచా కర్మణా మిమ్మల్నే కోరుకొన్నాను అందుకే ఇప్పటికీ చెబుతున్నా. నాకు మీ గతంతో పనిలేదు. నాకది అనవసరం. ఇప్పుడు చెప్పండి నాతో పెళ్లికి ఒప్పుకుంటారో లేదో'' దృఢంగా అన్నాడు ప్రియతమ్.

''ఊహూఁ'' అంది నవ్య.

''అదేం'' తెల్లబోతూ అడిగాడు ప్రియతమ్.

''ఎందుకో పెళ్లి అన్నది నాకు అచ్చిరాలేదని నా నమ్మకం. నా జీవితంలో పెళ్లి అనే పదానికి చోటులేదనిపిస్తోంది''అంది,

''మీకు పేరెంట్స్ లేక బంధువులెవరూ లేక పెళ్లి ఆలస్యం అయింది. అందుకు ఫీలవుతున్నారా? మీకె లాంటి మ్యారేజ్ కావాలో చెప్పండి...ఐ మీన్ రిజిష్టర్ మ్యారేజా లేక... ''

''అదేంకాదు. పెళ్లి అనేది లేకుండా మనం జీవితాన్ని పంచుకో కూడదా?''అంది నవ్య అతని మాటలకు అడ్డువస్తూ.

బిత్తరపోయాడు ప్రియతమ్.

''ఇదేదో'' కలిసుందాం...రా' సినిమా కాదు జీవితం. పెళ్లి చేసు కుంటేనే ఆడదానికి గౌరవం. ఆమె జీవితానికో భద్రత. అదొక సెక్యూర్



లైఫ్...''

''ఆపండి. నేను చేసుకున్న రెండు పెళ్ళిళ్ళు- నాకేపాటి భద్రతని ఇచ్చాయ్. ఏపాటి అక్కరకొచ్చాయ్. పైగా నన్ను నవ్వుల పాలు చేశాయ్. ఈ మూడేళ్లనుండి నేను సర్వస్వతంత్రంగా ఉన్నాను. నాచేతి కొచ్చినంత ఖర్చు పెట్టుకుంటున్నాను. నాక్కిష్టం వచ్చిన సిన్మా చూస్తున్నా. కోరిన బట్ట, కోరిన తిండి- పెళ్ళయ్యాక ఇవన్నీ సాధ్యపడతాయో లేదో? పెళ్లి అనగానే అధికారం చెలాయించే మొగుడే గుర్తుకొస్తాడు. నా వ్యక్తిత్వాన్ని చంపుకుని నేనుండలేను. అందుకే పెళ్లంటే నాక్కిష్టంలేదు'' తేల్చి చెప్పింది నవ్య.

''పెళ్లి లేకుండా కలిసి ఉండడమనేది మగాడి విషయంలో ఓకేనే కానీ ఆడదాని విషయంలో కాదు'' అన్నాడు ప్రియతమ్.

''ఏంటండీ ఆడదీ ఆడదీ అంటారు. అసలు ఆడాళ్ల మీద మీకు తేలిక భావం ఉన్నట్లుందే''

''అమ్మమ్మమ్మ...ఎంత మాట సృష్టిలోకెల్లా అతి బలహీనురాలూ అలాగే అతి బలవంతురాలూ ఆడదేనన్న అభిప్రాయంతో నేనేకీభవిస్తాను''

''సరే! ఇప్పుడు చెప్పండి నా ప్రపోజల్ మీకంగీకారమేనా? ఆలోచించి చెప్పండి. కంగారేం లేదు. నాకైతే వెనకాముందు ఎవరూ లేరు కాబట్టి తెగించి ఈ నిర్ణయం తీసుకున్నాను'' అంది ప్రియతమ్‌తో.

ఆ మర్నాడే తన నిర్ణయాన్ని తెలిపాడు ప్రియతమ్. ఇద్దరూ కలిసి ఇంటి క్కావలసిన లిస్ట్ తయారుచేశారు. ఇల్లు దొరకడం కష్టమైనా ఎలాగో కష్టపడి ఓ గది సంపాదించారు. తాము కొన్న సామానంతా ఒకరితో ఒకరు సంప్రదిం చుకుంటూ సర్దుకున్నారు. పగలంతా పనితోనే సరిపోయింది. సాయంత్రం అలా షికారుకి వెళ్లొచ్చారు.

రాత్రవుతున్నకొద్దీ నవ్యలో కొద్దిగా భయం చోటుచేసుకోసాగింది.

తన నిర్ణయం కరెక్టేనా అన్న అనుమానం. తొలి కలయిక పట్ల మనసు మూలల్లో ఉన్న భయం-ఆసక్తి అన్నీ కలగాపులగమై పోయాయి.

మంచం మీద మల్లెపూలు జల్లుతూ ''ఏంటి నవ్యా! అలా టెన్షన్‌గా ఉన్నావ్. నీకిష్టం లేకపోతే ఈ కార్యక్రమం ఇప్పుడొద్దులే'' అన్నాడు ప్రియతమ్ ఆమె దగ్గరికొస్తూ.

అతని మాటల్లోని ఏ ఆర్తి ఆమె గుండెలకు తాకిందో గానీ ఒక్కసారిగా వచ్చి అతన్ని చుట్టుకుపోయింది.

తన కౌగిలిలో ఆమె మేను సన్నగా వణకటం, అతన్లోని తడబాటు ఒకరి కొకరికట్టే తెలియజేశాయ్.

తామిద్దరికీ అదే తొలి సమాగమమని.

ఆమె తలలోని మల్లెపూల సువాసన అతనిలోని కోరికను రెచ్చగొడు తుంటే అతనామెని ఆవేశంగా హత్తుకున్నాడు. నవ్య శరీరంలోని పులకింత అతనికి ఆహ్వానం పలికింది. అదే పులకింతకు లోనైన అతను మత్తుగా 'నవ్యా' అని పిలుస్తూంటే నవ్య పెదవి విప్పి జవాబు చెప్పాలన్పించలేదు. ఆ కౌగిలి ఇస్తున్న సుఖం. అంతకు మించిన భద్రత ఆమెను వివశురాలిని చేయసాగాయి.

అతని చొరవో, ఆమె చొరవో మొత్తానికి ఇద్దరూ ప్రణయాంబుధిలో మునిగిపోయారు. అలసి సొలసిపో యారు.

''ఏయ్ నవ్యా ఏంటి లేచి కూర్చు న్నావ్ నిద్రపట్టలేదా'' అని అడుగు తోన్న ప్రియతమ్ మాటలతో ఈ లోకంలోకి వచ్చింది నవ్య.

''మీకప్పుడే మెలకువ ఎలా వచ్చింది?'' అడిగింది నవ్వుతూ.

''అదుగో మళ్లీ మీరంటున్నావు. అలా పిలవకు నవ్యా. 'నువ్వు' అంటుంటేనే నాకు నువ్వు నా స్వంతమనిపిస్తావ్. మల్లి చెండులాంటి నీ స్పర్శ లేకుంటే నాకెలా నిద్రపడుతుందమ్మా'' అంటూ తమకంగా తన తలని ఆమె వక్షస్థలంలో దాచుకుంటూ అడిగాడు.

''ప్రియా ఇందాక నేను నా ఫ్రెండ్ అదే డాక్టర్ రాధిక దగ్గరకు వెళ్లానని చెప్పానా! అది నాకు...నేను తల్లిని కాబోతున్నానని చెప్పింది'' అంది నవ్య.

ఒక్కసారిగా ఆమెని వదిలేశాడు ప్రియతమ్.

అదెంతో బాధ కల్గించింది నవ్యకి.

''ఏంటి ప్రియా! నీకు పిల్లలంటే ఇష్టం లేదా?'' అడిగింది ఆందోళనగా.

''ఎందుకు లేదు. చాలా చాలా ఇష్టం. కానీ మనకి పిల్లలొద్దు. నువ్ వెంటనే అబార్షన్ చేయించుకో'' తల తిప్పేస్తూ అన్నాడు ప్రియతమ్.

నిర్ఘాంతపోయింది నవ్య. తనీవార్త చెప్పగానే ప్రియతమ్ ఉబ్బితబ్బిబ్బవుతా డని ఊహించింది.

''ఏమంటున్నావ్ ప్రియతమ్. ఇటు తిరిగి నా మొహం చూసి చెప్పు'' కన్నీళ్లతో అంది నవ్య.

''నవ్యా! నీకిచ్చిన మాట కోసం ఎన్నో ఎన్నెన్నో అవమానాలని భరిం చాల్సి వస్తోంది. మనిద్దరిది ఇల్లీగల్ సంబంధం అని ఇప్పటికే ఎందరో అంటు న్నారు. నా అవసరం కోసం నిన్ను వాడుకుంటున్నానని అవాకులు చెవాకులు పేలుతున్నారు. మరికొందరైతే 'నీ వాడకం కాగానే చెప్పు మేం వాడు కుంటాం' అని పచ్చిగా పేలారు. ఎందరితో ఎన్ని రకాల దెబ్బలాటవుతు న్నాయో నీకు తెలీదు. మా అమ్మనాన్నలకి, బంధువర్గానికి దూరమ య్యాను. మనకొక్క మంచి బంధువు లేడు. ఇరుగుపొరుగు లేదు. నిన్నెవ రైనా ఒక్కనాడు ఫంక్షన్‌కైనా పిలిచారా? ఓ వ్యభిచారిణిలా ట్రీట్ చేస్తున్నారు. ఇవన్నీ భరించలేక పోతూంటే మళ్లీ ఇదొకటా? మన పిల్లలు మనమూలంగా ఎన్నెన్ని అవమానాలని ఎదుర్కోవలసి వస్తుందో. వాళ్లని ఇల్లీగల్ అంటూంటే వాళ్లెంత బాధపడతారో వద్దు మనకి అస్సలు పిల్లలొద్దు'' అన్నాడు ఆవే శంగా.

అతనెంత కాలం నుండి మనసులో దాచుకున్నాడో గానీ ఒక్కసారిగా అత నలా 'బరస్ట్' కాగానే నవ్య నిలువెల్లా కదిలిపోయింది.

''ప్రియా! నా భయం నీకిన్ని అవమానాల్ని తెచ్చిపెడుతుందనుకోలేదు. నాకిప్పుడిప్పుడు పెళ్లంటే ఉన్న వ్యతిరేకత తగ్గుతూ వస్తోంది. కానీ పెళ్లి చేసు కుంటే నువ్ నాకు దూరం అయిపోతావన్న భయం నన్ను పీడిస్తోంది అందుకే...'' కన్నీళ్లతో ఇక మాట్లాడలేకపోయింది నవ్య.

''పిచ్చీ! నేను నీకు దూరమయ్యే యోగమే ఉంటే మన తొలి కలయిక కాగానే దూరమై ఉండేవాడినేమో. నాకైతే మనం ఏనాడో దంపతులమయ్యా మన్న ఫీలింగే ఉంది. నీకలా లేదేమో?''

''లేందే నన్ను నేను నీకర్పించు కొంటానా? రేపే వెళ్లి మీ వాళ్లతో మాట్లాడు. వాళ్ళు ఏ రకం పెళ్ళన్నా నేను సిద్ధమే'' అంది దృఢంగా నవ్య.

''నువ్ నీ పేరుకు తగ్గట్టే జీవితం లోనూ కొత్త పంథా అవలంభిస్తు న్నావ్. మొదట కాపురం ఆ తర్వాత కల్యాణం అని'' నవ్వుతూ అంటోన్న ప్రియతమ్‌తో తనూ శ్రుతి కలిపింది నవ్య.

☆

